నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

08.

nipuna
Every Wednesday Free Supplement

10 జూలై 2024
పేజీలు 8


### వనమహోత్సవం

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది వనమహోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 20.02 కోట్ల మొక్కలను నాటనున్నారు. పురపాలక శాఖ పరిధిలో 10.09 కోట్ల మొక్కలు, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖలో 6.37 కోట్లు, అటవీ శాఖ పరిధిలో 1.34 కోట్ల మొక్కలను నాటనున్నారు.

## అంతర్జాతీయం

**రష్యా**

- రష్యాకు చెందిన ఆర్‌ఈఎస్‌యూఆర్‌ఎస్-పీ1 ఉపగ్రహం ముక్కలయ్యింది. అంతరిక్షంలో ఇది పూర్తి స్థాయిలో చెత్తగా



మారింది. లో ఎర్త్ కక్ష్యలో ఈ సంఘటన జరిగింది.

**అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ**

- కృత్రిమ మేధ సంసిద్ధత సూచీని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెలువరించింది. మొత్తం 174 దేశాలను పరిశీలించింది. సింగపూర్ అగ్రస్థానంలో ఉండగా, భారత్ 72వ స్థానంలో ఉంది. కృత్రిమ మేధకు అవసరమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, మానవ మూలధనం, కార్మిక విధానాలు-మార్కెట్, ఆర్థిక-సృజనాత్మకత ఎంత మేరకు సమీకృతం అయ్యాయి, నైతిక అంశాలు-నియంత్రణలు తదితర అంశాల ఆధారంగా ఈ సూచీని అభివృద్ధి చేశారు.

**ప్రపంచ బ్యాంక్**

- భారతదేశంలో హరిత హైడ్రోజన్ ఉత్పత్తిని పెంచేందుకు ప్రపంచ బ్యాంక్ 1.5 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని అందించనుంది. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలన్న భారత్ లక్ష్యాన్ని చేరుకొనేందుకు ఈ మొత్తాన్ని వినియోగిస్తారు. అలాగే 2070 నాటికి కార్బన్ తటస్థతకు చేరుకోవాలన్న ఆశయం కూడా భారత్ కలిగి ఉంది. ఇందుకు కూడా ఈ సాయం ఉపయోగపడనుంది.

**ప్రాజెక్ట్ నెక్సస్**

- ప్రాజెక్ట్ నెక్సస్ అనేది ఒక ఒప్పందం.



ఇందులో భాగంగా ఉన్నది 1. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2. బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ 3. ఆగ్నేయాసియా కూటమికి చెందిన మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్ దేశాలు. సుస్థిర, వేగంగా ఉండేలా సరిహద్దు దాటి చేసే చెల్లింపులకు సంబంధించిన ఈ ఒప్పందం. 2026 నాటికి సత్వర చెల్లింపు విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు ఈ ప్రాజెక్టులో భాగంగా చర్యలు తీసుకోనున్నారు.

**జపాన్**

- టోక్యోకు సమీపంలో 1200 మైళ్ల దూరంలో 230 మిలియన్ టన్నుల ఖనిజాలను పరిశోధకులు గుర్తించారు. కోబాల్ట్, నికెల్ కూడా ఇందులో ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వీటిని వినియోగించుకొనేందుకు సుమారుగా దశాబ్ద జపాన్ అవసరాలను ఈ ఖనిజాలు తీర్చనున్నాయి. మినామి తొరిషిమా అనే దీవిలో ఈ ఖనిజాలు లభించాయి.

## రోజులు-ప్రాముఖ్యత

**జూలై 3**

- ఏటా జూలై 3న ప్లాస్టిక్ వ్యతిరేక రోజుగా నిర్వహిస్తారు. పర్యావరణానికి ప్లాస్టిక్ ఏ విధంగా హాని కలిగిస్తుందో అనే అంశాన్ని అందరికీ తెలియజేస్తారు. ప్లాస్టిక్ జీవిత కాలం సుదీర్ఘమైంది. విషాన్ని వెదజల్లుతూ వన్యప్రాణులకు కీడు చేస్తుంది. భూ తాపానికి కూడా కారణమవుతుంది.

**జూలై 2**

- ఏటా జూలై 2న ప్రపంచ క్రీడా జర్నలిస్టుల రోజుగా నిర్వహిస్తారు.

**జూలై 1**

- జూలై 1న ఎన్నో ప్రాముఖ్యతలను కలిగి ఉంది. ఆ రోజున జాతీయ వైద్యుల రోజుతో పాటు జీఎస్టీ, ఎస్‌బీఐ, సీఏ రోజుగా కూడా నిర్వహిస్తారు.

**జూన్ 30**

- ఏటా జూన్ 30న గ్రహశకలపు రోజుగా నిర్వహిస్తారు.




భూమికి సమీపంలో వచ్చే గ్రహ శకలాలతో జరిగే నష్టాన్ని ప్రజలందరికీ తెలియచేసే ఉద్దేశంతో ఈ రోజును ఎంపిక చేశారు. అలాగే ఇదే రోజును అంతర్జాతీయ 'పార్లమెంటరిజమ్'గా నిర్వహిస్తారు. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలాంటి శాసన వ్యవస్థల పట్ల అవగాహన కల్పిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'పార్లమెంటరీ దౌత్యం: శాంతి-అవగాహన కోసం వారధుల నిర్మాణం'

**జూన్ 29**

- ఏటా జూన్ 29న ప్రపంచ ఉష్ణ మండల ప్రాంత రోజుగా నిర్వహిస్తారు. భూమిపై ఈ ప్రాంత ప్రాధాన్యం, వైవిధ్యం గురించి అందరికీ తెలిపేందుకు ఉద్దేశించింది ఈ రోజు.

## జాతీయం




**కొత్త చట్టాలు**

- నూతన చట్టాలు జూలై 1న అమల్లోకి వచ్చాయి. బ్రిటిష్ పాలన కాలం నుంచి ఉన్న చట్టాలకు తెర పడింది. కొత్త చట్టాలను పార్లమెంట్ గతేడాది ఆమోదించింది. కొత్తగా వచ్చిన చట్టాలు..

1. **భారతీయ న్యాయ సంహిత:** ఇది 1860 నాటి భారతీయ శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్) స్థానంలో వచ్చింది. ఇందులో 356 సెక్షన్లు ఉన్నాయి. గతంలో ఐపీసీలో 511 ఉండేవి.
2. **భారత సాక్ష్య అధినియం:** ఇది 1872 నాటి భారతీయ సాక్ష్యాధార చట్టం స్థానంలో వచ్చింది. ఇందులో 170 సెక్షన్లు ఉన్నాయి. గతంలో 167 ఉండేవి. 23 సెక్షన్లలో మార్పులు చేశారు. ఒక సెక్షన్‌ను కలిపారు. ఐదింటిని తొలగించారు.
3. **భారతీయ నాగరిక్ సురక్ష సంహిత:** ఇందులో 533 సెక్షన్లు ఉన్నాయి.

**నిర్మాణ్ (ఎన్ఐఆర్ఎంఏఎన్)**

- ఎన్ఐఆర్ఎంఏఎన్ పూర్తి రూపం 'నోబుల్ ఇనిషియేటివ్ ఫర్ రివార్డింగ్ మెయిన్స్ ఆస్పిరేషన్స్ ఆఫ్ నేషనల్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్'. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కోల్ ఇండియా లిమిటెడ్ ప్రవేశపెట్టిందే నిర్మాణ్. యూపీఎస్సీ మెయిన్స్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఇందులో సాయం చేస్తారు. ప్రిలిమ్స్ పరీక్ష ఉత్తీర్ణులైన వారికి రూ.లక్ష ఇస్తారు. రూ.8 లక్షల్లోపు వార్షిక ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు మాత్రమే సాయం చేస్తారు. మహిళలు, థర్డ్ జెండర్ క్యాటగిరీలకు కూడా ఇది వర్తిస్తుంది. కోల్ ఇండియా కార్యకలాపాలు నిర్వహిస్తున్న 39 జిల్లాల వారికి ఇది వర్తిస్తుంది.

**సంపూర్ణత అభియాన్**

- ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల్లో అనుకున్న లక్ష్యాలను చేరేందుకు సంపూర్ణత అభియాన్‌ను నీతి ఆయోగ్ ప్రారంభించింది. సెప్టెంబర్ 30 వరకు ఇది కొనసాగనుంది. 112 ఆకాంక్షిత జిల్లాలు, 500 బ్లాకుల్లో దశల వారీగా కార్యక్రమం కొనసాగనుంది. గర్భిణులకు పరీక్ష, పోషకాహారం, చిన్నారులకు వ్యాధి నిరోధకత పెంపు వంటి అంశాలతో పాటు సాయిల్ హెల్త్ కార్డులు, పాఠశాలల్లో పుస్తకాలు, విద్యుత్ లభ్యత తదితర అంశాలు ఎంత వరకు అమలవుతున్నాయో ఇందులో పరిశీలిస్తారు.

**జంతు జాతుల జాబితా**

- భారతదేశంలో జంతు జాతుల జాబితా సమగ్ర వివరాలను రూపొందించనున్నారు. 1,04,561 జాతుల వివరాలను అందులో పొందుపరచనున్నారు. జాతుల గురించి సమగ్ర వివరాలను సిద్ధం చేయనున్న ప్రపంచ తొలి దేశం భారత్.

## తెలంగాణ

**ప్రత్యేక అధికారులు**

- రాష్ట్రంలో పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన మండల ప్రజాపరిషత్‌లకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. ఇందుకు 43 నంబర్ జీవోను విడుదల చేసింది. ప్రత్యేక అధికారుల నియామకం జరగడం ఇది రెండోసారి. 2018లో ఇలాగే ప్రత్యేక అధికారులను నియమించారు.

**బర్డ్ వాచింగ్**

- రాష్ట్రంలో 12 ప్రకృతి పర్యాటక సర్క్యూట్లను ప్రభుత్వం గుర్తించింది. పన్నెండింటిలో రక్షిత అటవీ ప్రాంతాలు ఏడు, అటవీ ప్రాంతాల వెలుపల ఐదు సర్క్యూట్లను ఎంపిక చేశారు.

**హైడ్రా**

- హైదరాబాద్‌లో విపత్తుల నిర్వహణకు హైడ్రాను ఏర్పాటు చేయనున్నారు. హైడ్రా అంటే హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్. 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు ఈ విభాగం సేవలు అందివ్వనుంది.

**మెట్రోకు అవార్డ్**

- హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డ్ లభించింది. అత్యుత్తమ భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నందుకు ట్రాన్స్‌పోర్టేషన్ విభాగంలో ఈ అవార్డ్ వచ్చింది.

**అతుల్ జైన్**

- కృష్ణా నది యాజమాన్య బోర్డ్ చైర్మన్‌గా అతుల్ జైన్‌ను నియమిస్తూ కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**కంటోన్మెంట్ విలీనం**

- సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని పౌర ప్రాంతాలను జీహెచ్ఎంసీలో విలీనం చేశారు. మిలిటరీ స్టేషన్ మినహా కంటోన్మెంట్‌లోని నివాస ప్రాంతాలకు జీహెచ్ఎంసీ పరిధి విస్తరిస్తుంది.

**ఆరోగ్య కేంద్రాలకు గుర్తింపు**

- వైద్య, ఆరోగ్య వసతుల్లో ప్రమాణాలు పాటించి జాతీయ నాణ్యత అస్యూరెన్స్ స్టాండర్డ్ గుర్తింపును తెలంగాణలోని ఐదు ఆస్పత్రులు దక్కించుకున్నాయి. అవి..

1. ఏరియా ఆస్పత్రి, హుజూరాబాద్
2. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కథలాపూర్
3. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఉట్నూర్
4. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం- అడుగుంటపల్లి
5. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం- ఏఏఎం దంసులాపురం

**సీతారామ ప్రాజెక్ట్ ట్రయల్ రన్**

- సీతారామ ప్రాజెక్ట్ ఫేజ్-1 పంప్‌హౌస్ ట్రయల్ రన్ విజయవంతం అయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం భీముని గుండం కొత్తూర్ వద్ద ఇది ఉంది.

## ఆర్థికం

**ఆధార సంవత్సరం మార్పునకు కమిటీ**

- జాతీయాదాయ గణంకాల్లో ఆధార సంవత్సరం కీలకమైంది. భారత్‌కు ప్రస్తుత ఆధార సంవత్సరం 2011-12. దీన్ని సమీక్షించేందుకు 26 మంది సభ్యులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి బిశ్వనాథ్ గోల్డర్ నేతృత్వం వహిస్తారు.




**ఈ-సంఖ్యికి పోర్టల్**

- దత్తాంశాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు గణాంకాలు-కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఈ-సంఖ్యికి (e-Sankhyiki) పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. జాతీయ అంశాలకు సంబంధించిన గణాంకాలను ఈ పోర్టల్‌లో నిక్షిప్తం చేస్తారు. విధాన నిర్ణేతలు, పరిశోధకులు, సాధారణ జనం కూడా వీటిని పరిశీలించవచ్చు.

## వార్తల్లో వ్యక్తులు

**హార్దిక్ పాండ్యా**

- టీ-20 ఆల్‌రౌండర్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ ఘనతను దక్కించుకున్న తొలి భారతీయ క్రికెటర్ హార్దిక్ పాండ్యా.



**వెంకయ్య నాయుడు**

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడి జీవితానికి సంబంధించి మూడు పుస్తకాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. ఆ పుస్తకాలు

1. **వెంకయ్య నాయుడు:** లైఫ్ ఇన్ సర్వీస్- దీన్ని నగేశ్ కుమార్ రచించారు. వెంకయ్య నాయుడి జీవిత చరిత్రను ఇందులో నిక్షిప్తం చేశారు.
2. **సెలబ్రేటింగ్ భారత్:** భారతదేశానికి 13వ ఉప రాష్ట్రపతిగా ఆయన అందించిన సేవలను ఇందులో పొందుపరిచారు. డాక్టర్ ఐవీ సుబ్బారావు దీన్ని రచించారు.
3. **మహానేత:** చిత్రాల రూపంలో వెంకయ్య నాయుడి చరిత్రను తెలుగు వాక్యాలతో ఈ పుస్తకంలో అందించారు. దీన్ని సంజయ్ కిశోర్ రచించారు.

**హేమంత్ సోరేన్**

- జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్‌ను ఆ రాష్ట్ర గవర్నర్ నియమించారు. భూ కుంభకోణం కేసులో ఆరోపణలు రావడంతో ఆయన జైలుకు వెళ్లారు. దీంతో తన పదవికి రాజీనామా చేశారు. విడుదల అనంతరం మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

**చల్లా శ్రీనివాసులు**

- ఎస్‌బీఐ చైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు పేరును ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్స్ బ్యూరో సిఫారసు చేసింది. ఆయన తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు.



**డిక్ స్కూఫ్**

- నెదర్లాండ్స్‌లోని నిఘా విభాగానికి నేతృత్వం వహించిన డిక్ స్కూఫ్, ప్రస్తుతం ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.


వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411


